తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
09 నవంబర్ 2025
పేజీలు : 8

# ప్రజా జీవితంలో బురద జల్లే ప్రయత్నం



6లో

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ముస్తాబాద్ నవంబర్ 8 (జనంసాక్షి)**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్, సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, కణమేని చక్రధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

# సామాజిక తెలంగాణ లక్ష్యం

## తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత





6లో

# గెలుపే లక్ష్యంగా జూబ్లీహిల్స్ ప్రచారం

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ ఇంటింటి ప్రచారం

**వేములవాడ, నవంబర్ 8 (జనంసాక్షి):**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది. జూబ్లీహిల్స్‌లోని ఎర్రగడ్డ ప్రాంతానికి ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో శనివారం రోజు విస్తృత ప్రచార చేశారు. ఎర్రగడ్డలోని 74వ బూత్ పరిధిలో వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ చురుకుగా పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపగడపకు చేరేలా తమ బృందం కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఆది శీనివాస్ తమకు ఇచ్చిన సూచనలు



మిగతా 5లో

# అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్

## రిమాండ్ కు తరలింపు

## నిందితులు పోలీసుల నుండి ఎప్పటికీ తప్పించుకోలేరు - జిల్లా ఎస్పీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 8 (జనంసాక్షి)**
రిపైర్ షెడ్ లోని కారును మరియు కామారెడ్డి లోని వివిధ ఇళ్ళలో దొంగతనాలకు పాల్పడి బంగారు,వెండి ఆభరణాలు, నగదు మరియు ఇళ్ల ముందు పార్క్ చేసిన బైక్ లను అపహరించిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.నిందితులు పోలీస్ ల నుండి ఎప్పటికీ తప్పించుకోలేరని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, వెల్లడించారు. 31.10.2025 రోజున చిన్నమల్లారెడ్డి గ్రామ శివారులో పాత జాతీయ రహదారి 7 రోడ్డు పక్క ఉన్న ఆటో ఎలక్ట్రికల్ షాపు రేకుల షెడ్డు లో గుర్తు తెలియని వ్యక్తులు రేకులను తొలగించి షెడ్ లోపలకి చొరబడి షెడ్డు నుండి కారు, వెహికిల్ స్కాన్నర్స్, బ్యాటరీలు, ఏసి ప్యానెల్ మరియు సీసీటీవీ హార్డ్ డిస్క్ లను దొంగిలించినారని దేవునిపల్లి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిచడం జరిగింది.ఇట్టి కేసు మరియు ఇటీవల దేవనపల్లి పోలీసు స్టేషన్ మరియు కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ ల పరిదిలో జరిగిన కొన్ని దొంగతనాల నేరస్తులను పట్టుకోవడానికి కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీ యం రాజేశ్ చంద్ర ఆదేశాలమేరకు కామారెడ్డి ఏ ఎస్ పి చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో కామారెడ్డి రూరల్ సిఐ రామన్,సిసిఎస్ సిఐ శ్రీనివాస్,దేవునిపల్లి ఎస్ఐలు రంజిత్ మరియు భువనేశ్వర్, సిసిఎస్ ఎస్ఐ ఉస్మాన్ లలో ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసి సీసీటీవీ కేమరాల ద్వారా మరియు ఇతర సాంకేతిక సమాచారం ఆధారంగా

మిగతా 5లో



# హిందువుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించారు..

- గుడుల నిర్మాణాలను ఏటీఎంలా వాడుతున్నారు..
- అధికారిక కార్యక్రమాల్లో ఎమ్మెల్యే భార్య పాల్గొనడం ఏంటీ..
- కాంగ్రెస్ మాజీలు శంకుస్థాపనలు..ప్రారంభోత్సవాలు చేయడమా..
- బీజేపీ నియోజకవర్గ ఇంచార్జీ కందుల సంధ్యారాణి..

## లయన్స్ క్లబ్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరానికి స్పందన




**వీణవంక, నవంబర్ 08 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని ఎలుబాక గ్రామంలోమాజీ ఉపసర్పంచ్ ఊట్ల దేవయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి గ్రామంలో గ్రామంలో మంచి స్పందన లభించింది.లయన్స్ క్లబ్ కరీంనగర్,గోల్డెన్ శాతవాహన, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,లయన్స్ సిటీ స్కాన్ డయాగ్నస్టిక్ కరీంనగర్ వారి సహకారంతో శనివారం వీణవంక మండలంలోని ఎలుబాక గ్రామంలో సుమారు150 మందికి డయాబెటిస్,రక్తపోటు పరీక్షలు ఉచితంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మితాహారం తినాలని,ఆకుకూరలు, కూరగాయల భోజనం చేయాలని, మద్యం సేవించరాదని,ప్రతీ రోజు యోగా,వ్యాయామం చేయాలని సూచించారు.లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తక్కువ ధరలో ఆరోగ్య పరీక్షలు చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎన్.గిరిధర్రావు, కార్యదర్శి నర్సింహారెడ్డి,కోఆర్డినేటర్ ఎం.శంకర్, ఉపాధ్యక్షులు రాములు,డైరెక్టర్లు గంగాధర్,వెంకటస్వామి, వెంకటస్వామి,డయాగ్నటిక్ సెంటర్ ల్యాట్ నిర్వాహకులు వినయ్, రవి,జిల్లా మాజీ రైతుబంధు సభ్యులు ముత్యాల శంకర్యాదవ్,బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు యం. భూమయ్య,మాజీ ఉపసర్పంచ్ రాజారాం,మాజీ సర్పంచ్ మాడ మధుసుధన్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు కొయ్యడ జాన్,కాశి పాక లూక,గ్రామ ప్రజలు లైన్స్ క్లబ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**జమ్మికుంట, నవంబర్ 8 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శనివారం రోజున జమ్మికుంట మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, వృద్ధులకు స్వీట్లు పంపిణీ చేసి టపాసులు కాల్ చెయ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పార్లమెంట్ సభ్యుడిగా, పిసిసి అధ్యక్షుడిగా ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పార్టీ కి అనేకమైన సేవలు చేస్తున్నారన్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి అనేకమైన కృషిచేసి 6 గ్యారంటీలను, ఇందిరమ్మ ఇండ్లను అమలు చేయడానికి ఎంతో కృషి చేస్తున్నటువంటి అలాగే సోనియాగాంధీ,రాహుల్ గాంధీ మాటలను నిజం చేయడానికి పనిచేస్తూ ముందుకు సాగుతున్నటువంటి ముఖ్యమంత్రికి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఇవ్వా లని రానున్న రోజుల్లో మరింత మహోన్నతమైన స్థాయికి పోవాలని కోరుకుంటున్నా మన్నా రు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణనాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, నవంబర్ 8 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి  జన్మదినం సందర్భంగా శనివారం ఇల్లందకుంట మండల కేంద్రంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థి దశ నుండి రాజకీయాలలో పాల్గొని జెడ్పిటిసిగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎంపీ గా, నేడు ముఖ్యమంత్రిగా అంచెలంచెలుగా  ఎదిగిన గొప్ప నాయకుడు అని వారు కొనియాడారు.రేవంత్ రెడ్డి తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే నాయకుడని,ఆయన రాజకీయ జీవితమంతా పోరాటాలు, ప్రజల సమస్యల పరిష్కారాల కోసం చేసిన కృషితోనే నిండిపోయిందని విద్యార్థి దశ నుంచి నడిపిస్తున్నారన్నారు.ఇంత గొప్ప గొప్ప నిర్ణయాలతో తెలంగాణ ను దేశానికి ఆదర్శంగా నిలుపుతున్న ముఖ్యమంత్రి  రేవంత్ రెడ్డి కీ తెలంగాణ సమాజమంతా ఆశీర్వదించి అండగా నిలబడాలని కోరుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఇంగ్లే రామారావు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గూడెం సారంగపాణి,మాజీ ఎంపీటీసీ ఎక్కేటి సంజీవరెడ్డిల తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కామారెడ్డిలలో  ఘనంగా సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 8 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా కేంద్రంలో టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆయన గృహంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ కౌన్సిలర్లు, యూత్ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా శనివారం కామారెడ్డి నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ జన్మదిన వేడుకలలో టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చుతూ,ప్రజా పాలనకు ప్రతీకగా నిలుస్తున్న రేవంత్ రెడ్డి ప్రజాసేవలో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజల ఆశీర్వాదాలతో గడపాలని ఆకాంక్షీచారు..ఈ కార్యక్రమంలో,పంపరి శ్రీనివాస్, నిమ్మ విజయ్ రెడ్డి,జూలూరి సుధాకర్,పిడుగు సాయిబాబా మమత,సలీం, శంకర్ రావు, ఊర్దొండ రవి,గడ్డమీది రమేష్, తాటి ప్రసాద్,కిరణ్, కోటేశ్వర్ ,రంగా రమేష్, రాములు, మెహర్ బాబా,యూత్ సభ్యులు,నర్సుల మహేష్, మున్ను, గౌస్, శశి,హైమద్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు  ఉన్నారు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తపస్ ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక వనభోజనాలు



**మల్లాపూర్, నవంబర్08(జనం సాక్షి)** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మెట్పల్లి డివిజన్ స్థాయి ఉపాధ్యాయ సమ్మేళనం మరియు కార్తీక వనభోజన కార్యక్రమాలు శ్రీ స్వయంభు రామలింగేశ్వర స్వామి ఆలయం వాల్గొండాలో ఘనంగా నిర్వహించరు.సనాతన సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ( టీపీస్ ) ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర బాద్యులు వొడ్నాల రాజశేఖర్ తెలిపారు ...భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను మరింతగా పెంపొందించేలా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా అధ్యక్షులు బోనగిరి దేవయ్య తెలియజేశారు...కార్యక్రమంలో జిల్లా భాద్యులు మహిపాల్ రెడ్డి మరియు రాగల మహేష్ , మహిళా కార్యదర్శి భాగ్యలక్ష్మి  మెట్పల్లి మల్లాపూర్ వీరపట్నం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరసింహ చారి మహేష్ కుమార్, జీవన్ రాజు భరత్ శ్రీధర్ వివిధ మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు......

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పైడి ఎల్లారెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి  నవంబర్ 8 (జనం సాక్షి)**జూబ్లీ హిల్స్ ఎన్నికల సందర్భంగా శనివారం రహమత్ నగర్ డివిజన్ కేంద్రంలో ప్రచారం లో డాక్టర్. పైడి ఎల్లారెడ్డి  ఓటర్లతో మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలనను గాలికి వదిలేసి. కుమ్ములాడుకుంటున్నారన్నారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపి గెలిస్తే రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాలని, చేతగాని తనాన్ని ఒప్పుకొని ప్రభుత్వం తన తప్పులని సరిదిద్దుకొని పరిపాలన  పై దృష్టి పెడుతుందన్నారు.

గత సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలుకు నోచుకోలేదని, కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ బిజెపి గెలుపు చెంపపెట్టు లాంటిదని అన్నారు.ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీకి. గాని బారాసా కు ఓటు వేస్తే ఎంఐఎం కు ఓటేసినట్టేనని గడపగడపకు తిరిగి ఓటర్లను కలిసి బిజెపిని గెలిపించాలని పేర్కొన్నారు. ఈ ప్రచారంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## లక్కీడ్రా లు నిర్వహించడం చట్టరిత్య నేరం భీంగల్ సీఐ సత్యనారాయణ గౌడ్

**ఆర్మూర్, నవంబర్ 8 (జనంసాక్షి):**లక్కీ డ్రా లు నిర్వహిస్తే సమాచారం అందించాలని, లక్కీ డ్రాలు చట్ట ప్రకారం నేరమని,ఇలాంటి చర్యలపై నిర్వాహకులపై కఠిన శిక్షలు విధిస్తామని భీంగల్ సీఐ సత్యనారాయణ గౌడ్ హెచ్చరించారు.జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు ఆర్మూర్ డివిజన్ పరిధిలోని భీంగల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. భీంగల్, మోర్తాడ్,ఎర్గట్ల మండల కేంద్రాలలో చిన్న చిన్న పల్లెటూర్లను లక్కీ డ్రాలను నిర్వహిస్తూ అమాయకపు ప్రజలను టార్గెట్ చేస్తూ మోసగిస్తున్నారనే వార్త కథనానికి స్పందించారు. చట్టబద్ధత లేని లక్కీ డ్రా నిర్వాహకులను నమ్మవద్దని, ప్రజలు వారిలో ట్రాప్ కు గురి కావద్దని హితవు పలికారు. కమర్షియల్,రెసిడెన్షియల్ ఫ్లాట్లు,బంగారం,బైకులు,విలువైన వస్తువులు ఆశ చూపి మధ్యలోని ఎత్తివేసి మోసం చేస్తారని చెప్పారు.ప్రజలందరూ లక్కీ డ్రా లపై పూర్తి అవగాహన కలిగి ఉండి,మోసపోవద్దని కోరారు.

## కరాటే పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులు



**ముత్తారం నవంబర్ 08(జనంసాక్షి )**ఆల్ ఇండియన్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు కరీంనగర్ లో శుక్రవారం నిర్వహించగా పోటీల్లో ముత్తారం మండలం ధర్యాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొని పథకాలు సాధించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సంతోష్ కుమార్ తెలిపారు.ఈ పోటీలలో పాఠశాల నుండి 32 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. మోడల్ స్కూల్ విద్యార్థులు కరాటే పాల్గొన్న విద్యార్థులు 32 మందికి 32 పథకాలు పతకం సాధించడంతో హీరో సుమన్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసాపత్రం అందజేసినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు విజేతలందరినీ అభినందిస్తూ, ఈ ఘన విజయానికి కరాటే ట్రైనర్ శివాని కఠిన శిక్షణ,ప్రోత్సాహం ,మార్గదర్శకత్వం ప్రధాన కారణమని పేర్కొన్నారు.అనంతరం మండల విద్యాధికారి హరిప్రసాద్ తోపాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ,ఈ విజయాలు ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని పాఠశాల మరింత గౌరవం పొందుతుందని పేర్కొన్నారు.

# ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## 55 వ జన్మదిన వేడుకలు



**వీణవంక నవంబర్ 8 (జనం సాక్షి)** వీణవంక తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 55వ జన్మదిన వేడుకలు వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పండ్లు పంపిణీ చేసి, బాణా సంచా కాల్చడం జరిగింది. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘపాల్ రెడ్డి,ఎండి సాహెబ్ హుస్సేన్,కర్ర భగవాన్ రెడ్డి లు మాట్లాడుతూ.. ఒక జెడ్పిటిసి స్థాయి నుంచి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే,ఎంపీ,టీపిసిసి అధ్యక్షులు ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్రము లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేసిన ఏకైక వ్యక్తి రేవంత్ రెడ్డి వారి చేసిన సేవను గుర్తించి కేంద్ర పార్టీ పెద్దలు మల్లికార్జున కార్గే శ్రీమతి సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి మంచి నాయకుడని పేద బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం పథకాలు ప్రవేశపెట్టడంలో దిట్ట అని భావించి వారికి ముఖ్యమంత్రి బాధ్యతలు అప్పగించడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో 6 గ్యారంటీలు అమలు కోసం నిరంతరం శ్రమిస్తూ రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ ఒకే నెలలో చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. వారు ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉంచాలని వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన కోరుకుంటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మండల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘపాల్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు ఎండీ సాహెబ్ హుస్సేన్,కర్ర భగవాన్ రెడ్డి,చిన్నాల ఐలయ్య యాదవ్, గంగాడి రాజిరెడ్డి,వడ్డేపల్లి కొమురయ్య,నల్ల కొండల్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు మేకల ఎల్లారెడ్డి, కురుమిళ్ళ తిరుపతయ్య,పానుగంటి మధుకర్,కర్ర తిరుపతి రెడ్డి,మ్యాక వీరయ్య,ధర్మ కర్త జున్నుతుల మధుకర్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ ఎండీ రషీద్, నల్ల కొండల్ రెడ్డి,ఆయా గ్రామాల నాయకులు చదువు జైపాల్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, అడిగోప్పల సంపత్,హరీష్ రెడ్డి, బొంగోని ప్రశాంత్,గ్రామ శాఖ అధ్యక్షులు మంతెన లక్ష్మీనారాయణ, అలేటి శ్రీపాల్ రెడ్డి,జున్నుతుల కోమల్ రెడ్డి,మ్యాడగొని కుమా స్వామి, ఉయ్యాల నాగరాజు, గురు,కట్కూరి ఉపేందర్ రెడ్డి,గాజుల శ్రీనివాస్, సమ్మిరెడ్డి,గెల్లు కొమురయ్య,అందె కుమార్,పర్లపల్లి ప్రసాద్, ఎండి ఎజాజ్ పాషా,మేడగోని శ్రీనివాస్,ఆవాల రామకృష్ణ, గట్టయ్య, తోపాటు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాలుగోన్నారు

## వరి ధాన్యము కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**మల్లాపూర్ నవంబర్08 (జనం సాక్షి)**మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం మల్లాపూర్ పరిధిలోగల గుండంపల్లి, రేగుంట శనివారం గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ఏఎంసి చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్షయ్య ప్రారభించారు ఇట్టి కార్యక్రమం లో ఏఎంసి వైస్ చైర్మన్ ఇట్టేడి నారాయణ రెడ్డి, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ మోరపాక శ్రీనివాస్, సొసైటీ కార్యదర్శి పాదం భూమేష్, రైతులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మ దిన వేడుకలు

**ముస్తాబాద్ నవంబర్ 8( జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలోరాజీవ్గాంధీవిగ్రహంవద్దముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల విజయ్ రెడ్డి మాట్లాడుతూజడ్పిటిసి స్థాయి నుండి 17 సంవత్సరాల కాలంలో ప్రతిపక్షాల నుండి ఎదురైన ఎన్నో అనుభవాలను ఎన్నో దిక్కారాలను ఎదిరించి ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగిన హైడ్రాతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించాడు కబ్జా అంటేనే భయపడేలా చేశాడు పేదల కోసం ఆరోగ్యశ్రీ సేవలను 5లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచి కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడం గర్వకారణం అన్నారు. మహిళా మణులను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్న నాయకుడు రేవంత్ రెడ్డి . ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసిన ప్రజల అండతో మరో 10 ఏళ్లు మీరే ముఖ్యమంత్రిగా ఉంటారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు





## ప్రజా నేతకు జన్మదిన శుభాకాంక్షలు

**పిట్లం నవంబర్ 08(జనం సాక్షి)**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు పిట్లం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు. నిత్యం ప్రజా సేవలో నిమగ్నమై రాష్ట్ర అభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు ప్రజలకు మరింత సుభిక్షంగా పాలన అందించేందుకు రాబోయే కాలంలో కూడా ప్రజలు ఆశలకు అనుగుణంగా రాష్ట్రాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు రేవంత్ రెడ్డికి మరింత శక్తి ఇవ్వాలని ప్రార్థించారు

## ప్రజా నేతకు జన్మదిన శుభాకాంక్షలు



**పిట్లం నవంబర్ 08(జనం సాక్షి)**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు పిట్లం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు. నిత్యం ప్రజా సేవలో నిమగ్నమై రాష్ట్ర అభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు ప్రజలకు మరింత సుభిక్షంగా పాలన అందించేందుకు రాబోయే కాలంలో కూడా ప్రజలు ఆశలకు అనుగుణంగా రాష్ట్రాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు రేవంత్ రెడ్డికి మరింత శక్తి ఇవ్వాలని ప్రార్థించారు

# స్థానికులకే గదులు అద్దెకు ఇవ్వాలని విజ్ఞప్తి



పెద్దపల్లి,నవంబర్ 08(జనంసాక్షి) : పెద్దపల్లి పట్టణంలో వ్యాపార సముదాయాలు, వ్యక్తిగత గదులను స్థానికులకే అద్దెకు ఇవ్వాలని భవన ఓనర్లను మార్వాడీ గో బ్యాక్ జెఎసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ సన్నీ, జిల్లా కన్వీనర్ పోలం సతీష్ యాదవ్, కో కన్వీనర్ కళ్ళేపల్లి రవి కోరారు. ఈ మేరకు పెద్దపల్లి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు మాడూరి వినోద్ కు శనివారం విజ్ఞాపన పత్రం అందజేశారు. పెద్దపల్లిలో మార్వాడీలకు ఇచ్చిన గదులను వాపస్ తీసుకుని స్థానికులకు ఇవ్వాలని కోరారు. తమ పోరాటానికి మద్దతు ఇచ్చి సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గద్దల బొడ్డుపల్లి రాంమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తితో కొక్కో చాంపియన్షిప్ పోటీల నిర్వహణ

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**పెద్దపల్లి,నవంబర్ 08(జనంసాక్షి) :** క్రీడా స్ఫూర్తితో కొక్కో చాంపియన్షిప్ పోటీల నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో తెలంగాణ సినియర్ ఇంటర్ జిల్లా కో-కో చాంపియన్షిప్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ తెలంగాణ సినియర్ ఇంటర్ జిల్లా కో-కో చాంపియన్షిప్ పోటీలలో పాల్గొనే బృందాలకు, క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. కోకో ఛాంపియన్షిప్ పోటీలు విజయవంతంగా నిర్వహించాలని, ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, జిల్లా ఎన్జీవో అధ్యక్షులు బొంకూరి శంకర్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఇల్లే యమపాశమైంది

### ఇంటి నిర్మాణపనులు పరిశీలించడానికి వెళ్లి వ్యక్తి మృత్యువాత



రామడుగు(జనంసాక్షి):రామడుగు మండలంలోని గోపాల్ రావుపేట గ్రామానికి చెందిన కొలిపాక విజయ్(25) శుక్రవారం తాను కొత్తగా నిర్మిస్తున్న ఇంటిని పరిశీలించడానికి వెళ్లి ప్రమాదవశాత్తు రెండో అంతస్తు నుంచి మొదటి అంతస్తుపై పడి తీవ్రంగా పడ్డాడు. అతడిని వెంటనే కరీంనగర్లో ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందాడని డాక్టర్లు చెప్పారు. మృతుడి అన్న ఉపేందర్ ఫిర్యాదు మేరకు ఎస్సై కె.రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# పాత నేరస్తులకు కౌన్సిలింగ్

## నేర ప్రవృత్తిని వీడాలని మంథని సీఐ హెచ్చరిక



**ముత్తారం నవంబర్ 07(జనంసాక్షి )**ముత్తారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లకు పోలీస్ స్టేషన్లో మంథని సీఐ రాజు గౌడ్ శుక్రవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రౌడీ షీటర్లతో సమావేశమై నేరాలకు దూరంగా ఉంటూ సత్ప్రవర్తన ఉంటే అధికారుల సూచనల ప్రకారం రౌడీ షీట్ తొలగిస్తామని అన్నారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మారాలని హితవు పలికారు. నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు. రౌడీ షీట్ ఉన్న ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తారం ఎస్సై ఎన్ రవికుమార్ ఉన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 08 (జనంసాక్షి) : పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. శనివారం తెలంగాణ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, ఆర్జీ-2 వైస్ ప్రెసిడెంట్ బాదావత్ శంకర్ నాయక్, గుండేటి రాజేశ్‌లు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సీఎం, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్‌లు ఎంతో కృషి చేశారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఒకటొకటిగా నెరవేరుస్తూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్లు ఉచిత కరెంటు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల ఉచిత వైద్యం, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, సన్నవడ్లకు క్వింటాల్కు 500 బోనస్, రైతు భరోసా, సంవత్సరంలో దాదాపు 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశారని తెలిపారు. రేవంత్ రెడ్డి నిరంతరం ప్రజల కోసం పోరాడే నాయకుడు తెలంగాణ అభివృద్ధి, వెలుగులు నింపిన శ్రామికుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కుల దామోదర్‌రావు, సీహెచ్.సదానందం, మార్క రాజు, మల్లారెడ్డి తిరుపతిరెడ్డి, రేషవేణి కేశవులు, దశరథం గౌడ్, రాజేష్, ఇరికి మహేష్, మోత్కు బుర్ర సంపత్ మారుపాక ఓదెలు, జి రమేష్, సతీష్. తదితరులు పాల్గొన్నారు.

# ఓసీపీ-3 ప్రాజెక్టులోని సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## హెచ్‌ఎంఎస్ డివిజన్ ఉపాధ్యాక్షుడు దావు రమేష్



**యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 08 (జనంసాక్షి)** : సింగరేణి ఆర్జీ-2 ఏరియాలోని ఓసీపీ-3 ప్రాజెక్టులోని సమస్యలను పరిష్కరించాలని హెచ్‌ఎంఎస్ నాయకులు నల్లబ్యాడ్జీతో నిరసన వ్యక్తం చేశారు. శనివారం కృషి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి హెచ్‌ఎంఎస్ డివిజన్ ఉపాధ్యాక్షుడు దావు రమేష్ నల్ల బ్యాడ్జీతో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ప్రతి నెల 20 మస్టర్లు లేవని కార్మికులను, కార్మిక కుటుంబాలను పిలిచి అడగవద్దని, కించపరచవద్దని, అలాగే నిలిచిపోయిన మెడికల్ బోర్డును రెండు నెలలకొకసారి పెట్టాలన్నారు.. ఒకటి వీఆర్ఎస్, ఒకటి జేబీసీసీఐ ఒప్పందం ప్రకారం, మెడికల్ బోర్డు పెట్టాలని, డీ- గ్రేడ్ సి-గ్రేడ్ ప్రమోషన్ ఎలాంటి షరతులు లేకుండా బ్యాక్ డేట్‌తో ఇవ్వాలని, క్యాంటిన్ సమయానికి తెరవాలని, కార్మికులకు నాణ్యమైన అల్పహారాన్ని అందించాలన్నారు. ఓసీపీ-3లో రోడ్లు మరమ్మత్తులు చేయాలని, లైటింగ్ మెరుగుపరుచాలని, డోజర్, గ్రేడర్, డంపర్‌లను సరిగా రిపేరు చేయక, స్పేర్స్ దొరకపోవడంతో కంపెనీకి తీవ్ర నష్టం జరుగుతుందని, కార్మికులు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని తెలిపారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఆయన వెంట ఆరె మల్లేష్, పాషా, అనిల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# గైరుహాజరు సర్క్యులర్‌ను తక్షణమే రద్దు చేయాలి

## సీఐటీయూ బ్రాంచ్ సెక్రటరీ కుంట ప్రవీణ్ కుమార్

**యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 08 (జనంసాక్షి)** : సింగరేణిలో నూతనంగా ప్రవేశపెట్టిన గైరుహాజరు సర్క్యులర్ తక్షణమే రద్దు చేయాలని సీఐటీయూ బ్రాంచ్ సెక్రటరీ కుంట ప్రవీణ్ కుమార్ యాజమాన్యాన్ని కోరారు. శనివారం ఓసీపీ-3 ప్రాజెక్టు, వకీలుపల్లి గనిలో నల్లబ్యాడ్జీలు ధరిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ.... ఇటీవల గైరుహాజరు కార్మికుల కొరకు తీసుకొచ్చిన సర్కులర్‌ను రెగ్యూలర్‌గా పనిచేసే కార్మికులందరికీ వర్తింపజేయడాన్ని, సంవత్సరానికి 100 మాస్టర్‌లను నిబంధనను ఎత్తివేసి, 150 మాస్టర్లు ఉండాలని ఉద్యోగ భద్రతను నిర్దాక్షణంగా తీసివేయడానికి వచ్చిన ఇట్టి సర్క్యులరును వ్యతిరేకిస్తూ, యాజమాన్యం ఇష్టానుసారంగా వ్యవహరించడాన్ని తప్పుపడుతుందన్నారు. ఇది సంస్థలోని వేలాది మంది కార్మికుల జీవితాలను, వారి హక్కులను తీవ్రంగా ప్రభావితం చేస్తుందన్నారు. యాజమాన్యం మొండి వైఖరిని వీడకపోతే, కార్మికులు తమ హక్కులను కాపాడుకోవడానికి ముందు ముందు మరింత ఉధృతమైన ఆందోళన కార్యక్రమాలను చేపట్టడానికి వెనుకాడరని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంపత్, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 08, (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 58వ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని షిరిడి సాయిబాబా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్‌లో కేక్ కట్ చేసి కాంగ్రెస్ శ్రేణులు స్వీట్లు పంపిణి చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి బాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల మద్దతుతో జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని అన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టని అభివృద్ధి రేవంత్‌రెడ్డి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చేపూరి రాజేశం, రోడ్డ రామచంద్రం, గుండాడి రాంరెడ్డి, కుంబాల మల్లారెడ్డి, నంది కిషన్, అనవేణి రవి, రఫీక్, సిరిపురం మహేందర్, బుచ్చిలింగం సతీష్ గౌడ్, ఏఎంసి డైరెక్టర్లు పొన్నాల తిరుపతిరెడ్డి, మేడిపల్లి రవీందర్, పొన్నాల మల్లారెడ్డి, ఎడ్ల రాజ్‌కుమార్, పుల్లయ్యగారి తిరుపతి గౌడ్, మూర్తి వెంకటేష్, ఇమామ్, సిరిపురం నరేందర్, గుడ్ల శ్రీనివాస్, సాయి ప్రేమ్, మామిళ్ల కిషన్‌లు పాల్గొన్నారు.

# మరణించిన వ్యక్తిని గుర్తు పడితే సమాచారం ఇవ్వండి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 8 (జనం సాక్షి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తా దగ్గర గల కాలభైరవ కిరాణా సూపర్ మార్కెట్ ముందు శనివారం ఓ గుర్తు తెలియని వ్యక్తి చనిపో యినాడు. ఇట్టి గుర్తుతెలియని వ్యక్తి యొక్క వయస్సు సుమారు 45 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల మధ్య ఉంది, ఇట్టి వ్యక్తిని గుర్తుపట్టుటకు ఆనవాలుగా కుడి చేతి పై గాయత్రి అని ఇంగ్లిష్ లో పచ్చబొట్టు ఉన్మది, ఇట్టి వ్యక్తి నలుపు, తెలుపు, నీలం రంగు డబ్బాల రేడిమేట్ చొక్కా, నీలం రంగు రేడిమేట్ ప్యాంటు కలదు.ఇట్టి వ్యక్తిని ఎవరైనా గుర్తించినచో కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ 8712686145, పోలీస్ స్టేషన్ నెంబర్ 8712666242 లకు సమాచారం ఇవ్వగలరని పట్టణ పోలీసులు తెలిపారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 8 (జనం సాక్షి)**కామారెడ్డి పట్టణంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు మరియు పట్టణ అధ్యక్షులు పండ్లరాజు, గుడుగుల శ్రీనివాస్, ఐరేని సందీప్, ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి మిఠాయిల పంపిణీ చేశారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి ఆసుపత్రిలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ .తెలంగాణ పునర్నిర్మాణంలో సీఎం రేవంత్‌రెడ్డి కీలకపాత్ర పోషిస్తున్నారని రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. సంక్షేమ రంగానికి పెద్దపీట వేస్తూ.. ఆరు గ్యారంటీల అమలు కోసం సీఎం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పదేళ్లుగా దోపిడీకి గురైన తెలం గాణను గాడిలో పెట్టేందుకు రేవంత్ చేస్తున్న పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు నిండు మనసుతో మద్దతు పలుకుతున్నారని చెప్పారుసురేష్,సిరాజుద్దీన్, పంపరి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**గంభీరావుపేట నవంబర్ 8( జనం సాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో అమరవీరుల స్థూపం వద్ద సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు,చిత్రపటం ముందు బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు, జిల్లా ఉపాధ్యక్షులు కొమరిశెట్టి తిరుపతి మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించే విషయంలో అన్ని వర్గాల ప్రజలు హాజర అభిమానిగా ప్రజల ఆదరణ పొందిన మహా నాయకుడు రేవంత్ రెడ్డి అని కొనియాడారు,ఈ కార్యక్రమంలో తిరుపతి తో పాటు మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య మాజీ ఎంపీటీసీ ఇరిగి పరుశరాములు, ఏఎంసీ డైరెక్టర్లు బాలరెడ్డి ప్రభాకర్ రాజనర్సు లింగం పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ శనిగరపు శంకర్, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఈసీ ఆధ్వర్యంలో జీఎం లలిత్‌కుమార్‌కు వినతీపత్రం



**గోదావరిఖని, జనంసాక్షి** :స్థానిక ఆర్జీ-1 జీఎం కార్యాలయ ఆవరణలో సింగరేణి అధికారుల సమస్యలు పరిష్కారం చేయాలనీ బీఈసి ఆధ్వర్యంలో జీఎం లలిత్‌కుమార్‌కు శనివారం వినతీపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా సీఎంఓఏఐ బీఈసీ పొనుగోటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఏరియా బాడీ నుంచి పీఆర్‌పీ తాత్సారం జరుగుతున్నదని, త్వరలోనే రిలే అంగర్ స్ట్రయిక్ చేద్దామని, బీసీ అనుగుణంగా నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు.బీఈసీ తీసుకునే తదుపరి కార్యాచరణను పీఆర్‌పీ సాధించే వరకు కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలన్నారు.ఈ నెల 24వ తేదీలోపు పరిష్కారం చేయని ఎడల ప్రతిరోజు ఏరియాలో నిరసన తెలుపుతామని తీర్మానం చేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు పొనుగోటి శ్రీనివాస్, బి.మల్లేశం, కోలా మల్లేశం, పెరుమాల్ల శ్రీనివాస్, దామోదర్, క్రాంతికుమార్,అన్వేష్, ఏరియాలోని అధికారులు ప్రతి డిపార్ట్మెంట్ నుంచి అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సయ్యద్ చుమన్ షావలి దర్గా ఉత్సవాలు



**జనంసాక్షి గాంధారి** మండల కేంద్రంలో సయ్యద్ చుమన్ షావలి దర్గా ఉర్సు ఉత్సవాలను శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పాత మసీద్ నుండి దర్గా వరకు ముస్లింలు గుర్రంపై సందల్ను ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ ఉత్సవాలను ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తామని మాజీ కోఆప్షన్ సభ్యుడు ముస్తఫా తెలిపారు. సాయంత్రం దర్గా వద్దే భోజన కార్యక్రమం ఉంటుందని ఆయన చెప్పారు. గ్రామ ప్రజలు భక్తులు పాల్గొనాలని కోరారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**గాంధారి, నవంబర్ 08: (జనం సాక్షి)** కామారెడ్డి జిల్లా గాంధారి మండల పరిధిలోని నెహ్రూ చౌరస్తా వద్ద శనివారం రోజు తెలంగాణ ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా గాంధారి మండల కాంగ్రెస్ పార్టీమండల నాయకులు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్

శనివారం తేది 08.11.2025 నాడు నర్సన్నపల్లి కమాన్ దగ్గర మరలా నేరం చేద్దామని అనుమనస్పదముగా తిరుగుతుండగా నిందితులను చాకచక్యంగా పట్టుకొని విచారించగ వారు మన జిల్లాలోని దేవునిపల్లి, కామారెడ్డి, సదాశివనగర్ మరియు భిక్కనూర్ పిఎస్ పరిధిలో నిందితులు చేసిన 15 దొంగతనాలను ఒప్పుకోవడం జరిగింది. అదేవిధముగా నిజామాబాద్ లోని రెంజల్, నిర్మల్ జిల్లాలోని బాసర పోలీస్ స్టేషన్ ల పరిదిలో నేరాలు చేసిన విషయాలు బయటపడ్డాయని కావున వారిని అరెస్ట్ చేసి కోర్ట్ ముందు హాజరుపర్చడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. షేక్ రఫీక్,షేక్ ఖాదర్,షేక్ ఖయ్యుమ్,బండారి అశోక్,షేక్ అజ్జు, వీరిని అరెస్ట్ చేసినట్టు తెలిపారు. వీరి వద్ద నుండి ఒక కారు, 3 బైక్ లు, 2 స్పానర్ లు, 3 ఇనుప రాడ్ లు, ఒక సుత్తె, స్క్రూ డ్రైవర్ టైప్ వెపన్, డీజిల్ క్యాన్, 1 వాహన డయగ్నస్టిక్ స్కానర్, 4 మొబైల్ ఫోన్లు స్వాధీర్ణపరుచుకున్నట్టు తెలిపారు. ఆపరేషన్ను విజయవంతంగా ముగించడంలో కామారెడ్డి రూరల్ సి.ఐ ఎస్. రామన్, సి.సి.ఎస్ సి.ఐ శ్రీనివాస్, దేవునిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సైలు రంజిత్ మరియు భువనేశ్వర్, సిసిఎస్ ఎస్ఐ ఉస్మాన్, ప్రవీన్ ఎస్సై ఎఫ్ పి బి, ఐటి సెల్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సి.సి.ఎస్ సిబ్బంది కిషన్, రాజవీర్ గణపతి, లక్ష్మీకాంత్, రవి, స్వామి, శ్రీనివాస్, మైసయ్య, శ్రావణ్ కుమార్, రాజేంద్ర కుమార్, అలాగే దేవునిపల్లి పిఎస్ హెచ్సీ కృష్ణారెడ్డి, పీసీలు రవికిరణ్, రాములు చూపిన సమన్వయం, చురుకుదనం మరియు నిబద్ధతను జిల్లా ఎస్పీ అభినందించారు.





# ట్రాక్టర్ ఆటో ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి

**మేడిపల్లి,నవంబర్ 8 (జనంసాక్షి):**



నవంబర్ 4 మంగళవారం రోజున సాయంత్రం భీమారం నుండి కొండాపూర్ కు వస్తున్న ఆటోను ఎదురుగా వస్తున్న రంగు శ్రీనివాస్ అనే వ్యక్తి తన ట్రాక్టర్ ను అతివేగంగా, నడిపి ఆటోకి ముందు భాగంలో ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్ అనుమల్ల గంగాధర్ , 55 సం: కొండాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి కరీంనగర్ ప్రతిమ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. మృతుని భార్య మమతా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలియజేశారు.

# గెలుపే లక్ష్యంగా జూబ్లీహిల్స్ ప్రచారం

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ ఇంటింటి ప్రచారం

మార్గదర్శకాలకు కట్టుబడి ప్రజల్లోకి వెళ్తున్నామని నవీన్ అన్నారు. ప్రచారం సందర్భంగా ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం, రుణ మాఫీ, మహిళా స్వశక్తి రుణాలు, మహిళలకు క్యాంటీన్లు, యువతకు ఉపాధి అవకాశాలు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించినట్లు ఆయన తెలిపారు.?ప్రతి గడపలో ప్రజలతో మమేకమై వారు ఎదుర్కొంటున్న సమస్యలను విని వాటి పరిష్కారానికి ఆది శీనివాస్ సూచనలతో ముందడుగు వేస్తున్నామని న్యాత నవీన్ తెలియజేశారు. నవంబర్ 11వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి, జూబ్లీహిల్స్ నుండి నవీన్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రతి ఓటరినీ కోరారు. ఇది కేవలం వ్యక్తిగత గెలుపు కాకుండా ప్రజా సంక్షేమం కొనసాగింపుకు అభివృద్ధి కి ఇచ్చే మద్దతు అవుతుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలకు ఆది శీనివాస్ సేవలు కొనసాగేందుకు, కాంగ్రెస్ పార్టీ పాలనలో అభివృద్ధి చక్రం మరింత వేగంగా నడవడానికి ప్రతి ఓటు ఎంతో విలువైనదని న్యాత నవీన్ విజ్ఞప్తి చేశారు.



# దళారులను నమ్మి మోసపోవద్దు

**- రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలి**

**- బాలానగర్ పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వేములవాడ, నవంబర్ , 8(జనం సాక్షి):**
రైతులు తాము కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని బాలానగర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా రైతులు కొనుగోలు కేంద్రంలో పోసుకున్న ధ్యానం కుప్పలను పరిశీలించి, ధాన్యం ఎప్పుడు తీసుకువచ్చారు స్థానికంగా కల్పించిన వసతులపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా లో ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో మొత్తం 238 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు 48,325 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. రైతులు తమ సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రామక్రిష్ణ, కో ఆ పరేటివ్ సొసైటీ సీఈవో మిట్ట లక్ష్మణ్, అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం వితరణ చేసిన కాంగ్రెస్ నేత

**సుల్తానాబాద్,నవంబర్ 08(జనంసాక్షి) :**
మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు శ్రీరామ్ నగర్ కు చెందిన పెద్దపల్లి రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, తొర్రికొండ ప్రభాకర్ బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, పెద్దపల్లి శేఖర్, పెద్దపల్లి హేమంత్ తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు 16 వరకు చెల్లించకపోతే 17 నుండి వంట బంద్

## సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్

### జిల్లా మహాసభలో నూతన కమిటీ ఎన్నిక

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 8 (జనం సాక్షి)**
మధ్యాహ్న భోజన కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా మహాసభ శనివారం పట్టణంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా సిఐటియు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు వంట చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ లో ఉన్న రెండు కోట్ల 28 లక్షల బిల్లులు వెంటనే చెల్లించాలని గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల 5వ తేదీ లోపు వంట బిల్లులు వేతనాలు చెల్లించాలని కార్మికులందరికీ ఇన్సూరెన్స్ పిఎఫ్ ఈఎస్ఐ యూనిఫారం గుర్తింపు కార్డులు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఆరు నెలలుగా పెండింగ్ బిల్లులు రావాల్సి ఉంటే వాటిని చెల్లించకుండా ఎమ్మెల్యే హెడ్మాస్టర్లు టీచర్లు ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టమని ఒత్తిడి చేయడం సరికాదన్నారు. ఇప్పటికే అప్పుల పాలైనటువంటి కార్మికులకు మెనూ అమలు చేయడం సాధ్యం కాదని తెలియజేశారు. మధ్యాహ్న భోజన వంట కార్మికుల్లో మెజార్టీ కార్మికులు ఎస్సీ ఎస్టీ బీసీలకు సంబంధించిన పేద కిందిస్థాయి తరగతి ప్రజలు





వాళ్ళు ఈరోజు ఈ అప్పుల బాధలు భరించలేక ఇంట్లో ఉన్న సామాన్లు తాళిబొట్లు తాకట్టు పెట్టి బతుకుతెరువు కోసం వంట కార్మికులుగా కొనసాగుతున్నారు కాబట్టి అధికారులైనా ఎమ్మెల్యే గారైన మానవత దృక్పథంతోని వాళ్ళ బిల్లులు ఇచ్చేందుకు కృషి చేయాలని అప్పటివరకు ఒత్తిడి చేసి వాళ్లను మానసిక వేదన గురిచేసి ఇబ్బందులకు నెట్టకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో ముదాం అరుణ్ రాజనర్సు, మోహన్, దశరథ్, కృష్ణ, మరియు వంట కార్మికులు పాల్గొన్నారు. మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నికున్నారు. అధ్యక్షులుగా సరస్వతి, కార్యదర్శిగా వెంకటేష్, కోశాధికారిగా వాణి, ఉపాధ్యక్షులుగా దుర్గయ్య, రాజమణి, ప్రమీల, సహాయ కార్యదర్శులుగా పరశురాములు, సత్తయ్య, లావణ్య, రజిత, ప్రచార కార్యదర్శిగా ఆంజనేయులు, మొత్తం 23 మందితో నూతన జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది.

# ప్రజా జీవితంలో బురద జల్లే ప్రయత్నం

## నిరాధార ఆరోపణలు చేయటం మానుకోవాలి.: జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల్ బ్యూరో, నవంబర్ 8,(జనం సాక్షి)** బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 70 ఏండ్ల క్రితం జరిగిన విషయాన్ని 7 ఏండ్ల క్రితం ఎమ్మెల్యే అయిన నా పై మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రావణి ఆరోపణలు అర్ధరహితం ఆది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని,జగిత్యాలలో నాకు అన్ని వర్గాల స్నేహితులు, వ్యాపారవేత్తలు కూడా ఉన్నారని, ప్రభుత్వ ఆస్తుల అన్యాక్రాంతం కావడంలో నా మద్దతు ఎప్పటికీ ఉండదని అన్నారు.తనపై ఆరోపణలు చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ వివాద కాంప్లెక్స్ లో వ్యాపార ప్రారంబానీకి వెళ్లారని,మాజీ మంత్రివర్యులు కూడా ఎంపీ ఎన్నికల ఓట్ల సందర్భంగా వ్యాపారవేత్త ఇంటికి వెళ్ళి అల్పాహారం చేశారని, నా పై అసత్య ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు.నా జీవితం తెరచిన పుస్తకం జగిత్యాల ప్రజలందరికీ తెలుసని,బురద జల్లే ప్రయత్నం చేయడం వల్లనే బురద కడుక్కోవడానికి ప్రజలకు అన్ని విషయాలు తెలియాలని ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది అన్నారు.ఏ విషయం లో నైనా మీడియా ప్రతినిధులకు వివరణ ఇస్తా అసత్య ప్రచారాలు,వార్తలు రాయవద్దని కోరారు. అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ కింద బ్యాంక్ లోన్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు సేకరించి జగిత్యాల కు అత్యధికంగా 50 కోట్లు నిధులు మంజూరు,ఆర్మూరు 18.70 కోట్లు, బోధన్ 18.70 కోట్లు నిజామాబాద్ కు 32 కోట్లు మంజూరు చేయటం జరిగిందని, హౌసింగ్ బ్యాంక్ ద్వారా రాష్ట్రాలకు అప్పు గా వచ్చింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 7 ఏండ్ల లో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.నేషనల్ హౌసింగ్ బ్యాంక్ ద్వారా రాష్ట్రం జగిత్యాల కు 50 కోట్లు,రాష్ట్ర ప్రభుత్వం నిధులు 12 కోట్లు మొత్తం గా 62.50 లక్షల కోట్లు,రాయికల్ పట్టణ అభివృద్ధి కి 15 కోట్లు మంజూరు చేయటం జరిగింది అన్నారు. నిధులు తెస్తే ఓర్వలేకనేజగిత్యాల అభివృద్ధికి అడ్డం పడే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

**కేంద్రీయ విద్యాలయం..**

జగిత్యాల తిప్పన్న పెట్ బ్లాక్ స్పాట్ రోడ్డు, రోళ్ళవాగు పర్యావరణ అనుమతులు పరిష్కారం తదితరప్రతిపాదనలు ఎంపీ గారి దృష్టికి తీసుకెళ్లడం నా వంతు బాధ్యత..

138 సర్వే నంబర్ భూమిలో ఉన్న కృష్ణ పెట్రోల్ బంక్,బాలకృష్ణ బార్, స్వాగత్ బార్ లు ఇతర వ్యాపార సముదాయాలు జగిత్యాల మున్సిపల్ భూమికి సంబంధించి చట్ట విరుద్ధం గా ఉన్నట్లయితే అట్టి సముదాయాల పై తగుచర్యలు తీసుకోవాలనిజిల్లా కలెక్టర్ ని కోరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు గోలి శ్రీనివాస్, బాలే శంకర్, క్యాదసు నాగయ్యా, చెట్పల్లి సుధాకర్, ముస్కు నారాయణ రెడ్డి, కుసరి అనిల్, దుమాల రాజ్ కుమార్, బద్దం జగన్, పంబల రాము, బంగారం, శ్రీనివాస్, తిరుమలయ్య, బోడ్ల జగదీష్, అహమ్మద్ కోరే, గంగమల్లు, రామ్మోహన్ రావు, గుర్రం రాము, క్యాదసు నవీన్, శేఖర్, అరుముల్ల పవన్, దాసరి ప్రవీణ్, పోతునుక మహేష్, లవంగ రాజేందర్, రామకృష్ణ రెడ్డి, శరత్ రావు, రంగు మహేష్, శ్రీరామ్ , ప్రవీణ్ రావు, గౌస్ వంశీబాబు, గంగాధర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వివేకానంద హై స్కూల్ విద్యార్థుల విహారయాత్ర

**సుల్తానాబాద్,నవంబర్ 08(జనంసాక్షి) :**

స్థానిక వివేకానంద హై స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో,ఆధ్యాత్మికత మహాభారతం రామాయణం వంటి ఇతిహాసాలపై అవగాహన నిమిత్తం యాదగిరిగుట్ట ,సురేంద్రపురికి విహారయాత్రకు తరలి వెళ్లారు. విహారయాత్రలో మహాభారతం రామాయణం ఇతిహాసాల లోని గొప్పతనం గురించి పిల్లలకు అవగాహన కల్పించడం కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాఠశాల కరస్పాండెంట్ భూసారపు రవీందర్, స్కూల్ ప్రిన్సిపల్ భూసారపు సుజాత, జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ పిన్నింటి రజిత అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఈ నెల 17న తిరుమల తిరుపతి దేవస్థానం భగవద్గీత కంఠస్థ పోటీలు

## - గాయత్రి విద్యానికేతన్ పెద్దపల్లి లో

**పెద్దపల్లి,నవంబర్ 08(జనంసాక్షి) :**

తిరుమల తిరుపతి దేవస్థానం భగవద్గీత కంఠస్థ పోటీలు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి విద్యానికేతన్ పెద్దపల్లిలో,ఈనెల 17న నిర్వహించడం జరుగుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మెంగని చంద్రశేఖర్ తెలిపారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం ప్రజల్లో భక్తి భావం పెంపొందించుటకై తిరుమల లో జరుగుతున్న కొన్ని కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళుటకై పలు కార్యక్రమాలు పలు జిల్లాలలో ధర్మ ప్రచార పరిషత్ ను ఏర్పాటు చేసి ఆ ధర్మ ప్రచార పరిషత్ ద్వారా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే మన గుడి కార్యక్రమంలో గీతా జయంతిని పురస్కరించుకొని ఈనెల 17న,పెద్దపల్లి జిల్లాలో గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని, ఇందుకుగాను ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల పిల్లలను ప్రోత్సహించి ఇట్టి పోటీలో పాల్గొనేలా చూడాలని చంద్రశేఖర్ కోరారు. ఇట్టి పోటీలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి 1116 రూపాయలు ద్వితీయ బహుమతి 816 తృతీయ బహుమతి 516 మరియు దేవస్థానం తరపున మెమొంటో అందించడం జరుగుతుందనీ, ఇందులో ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు 14వ అధ్యాయం గుణత్రయ విభాగయోగము పదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు 16వ అధ్యాయం దైవాసుర సంపద్విభాగయోగము,18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వయస్సు గలవారు నిత్యజీవితంలో భగవద్గీత బావ విశ్లేషణ ఉంటుందన్నారు. పోటీలకు అన్ని పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనేలా పిల్లల తల్లిదండ్రులు పాఠశాలల నిర్వాహకులను,ప్రోత్సహించి పిల్లల మంచి భవిష్యత్తుకు పునాదులు వేయాలని చంద్రశేఖర్ తెలిపారు.

# గుప్త నిధుల కోసం సందరెల్లి శివాలయంలో తవ్వకాలు

## నిర్మానుష్యంగా ఉండటంతో అదును చేసుకుంటున్న దుండగులు..



**ముత్తారం నవంబర్ 08(జనంసాక్షి)**

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సందరెల్లి గ్రామ శివారులో పురాతన శివాలయంలో గుర్తు తెలియని దుండగులు గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపారు. సందరెల్లి గ్రామానికి దూరంగా మానేరు పరివాహకంగా నిర్మానుష్య ప్రాంతంలో ఈ గుడి ఉండటంతో అదునుగా చేసుకొని దుండగులు తవ్వకాలను జరిపారు. గతంలో కూడా చాలా మంది ఇక్కడ గుప్త నిధులు ఉన్నాయని భావించి తవ్వకాలు చేపట్టారు. శుక్రవారం రాత్రి వేళలో గుర్తు తెలియని దుండగలు తవ్వకాలు చేపట్టడంతో ఖమ్మం పల్లి గ్రామ పంచాయితీ పరిధిలో కలకలం రేపుతున్నాయి . ప్రభుత్వాలు ఎన్ని మారిన ఈ పురాతన శివాలయంను పట్టించుకోకపోవడంతో ఇక్కడ ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయి. ఇప్పటికైనా ఈ ప్రాంతంలో సిసి కెమరాలు ఏర్పాటు చేసి పురాతన ఆలయాన్ని కాపాడాల్సిన బాధ్యతల అధికారులపై ఎంతైనా ఉంది.



# సామాజిక తెలంగాణ లక్ష్యం

## - తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**సుల్తానాబాద్,నవంబర్ 08(జనంసాక్షి) :**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, తెలంగాణ పునర్నిర్మాణం కోసం సామాజిక తెలంగాణ లక్ష్యంగా ముందుకు సాగుదామని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. శనివారం హైదరాబాద్ జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా తెలంగాణ జాగృతి అధ్యక్షులు కోదాటి శ్రీనివాసరావు నేతృత్వంలో సుల్తానాబాద్ కు చెందిన సీనియర్ నాయకులు యాదవ సంఘం అధ్యక్షులు తాత సదానందం యాదవ్, సహకార ఉద్యోగుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు బొంగో ని శంకరయ్య గౌడ్, రజక సంఘం నాయకులు నిట్టూరి సంపత్ లకు జాగృతి కండవకప్పి కవిత సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమాల ఖిల్లా పెద్దపెల్లి జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. జాగృతి నేతృత్వంలో కార్మిక,కర్షక, మహిళా తదితర రంగాల్లో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. తెలంగాణ జాగృతిలో చేరిన తాత సదానందం యాదవ్, బొంగోని శంకరయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు శ్రమించినట్లుగానే, పెద్దపెల్లి జిల్లాలో జాగృతి బలోపేతానికి కృషి చేయడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామని వారు స్పష్టం చేశారు.







## తూడూరి శ్రీనివాస్ మరణం తీరనిలోటు

**రామగుండం, జనంసాక్షి :**
గ్రామ కారోబార్ తూడూరి శ్రీనివాస్ గౌడ్ మరణం గ్రామ పంచాయతీ కార్మికులకు. సిఐటీయు కు తీరని లోటని సిఐటీయు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు అన్నారు. అంతర్గాం మండలంలోని ఎగ్లాస్పూర్ హరామనికి చెందిన తూడూరి శ్రీనివాస్ గౌడ్ గుండెపోటుతో అకాల మరణం పొందగా. శనివారం అయన భౌతిక కాయానికి సిఐటీయు జిల్లా నాయకులు వై యాకయ్య. వేల్పుల కుమారస్వామి. ముత్యం రావులు సిఐటీయు జెండా కప్పి. పూల మాల వేసి ఘన నివాళులార్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా కారోబార్ గా సేవలందిస్తూనే. పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన నాయకుడని. అయన కుటుంబానికి సిఐటీయు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. అనంతరం జరిగిన అంతిమ యాత్రలో నాయకులు పాడే మోసి. అంత్యక్రియలలో పాల్గొన్నారు పాల్గొన్నవారిలో నాయకులు ఎన్ బిక్షపతి. ఎం రామాచారి. ఎస్ రవీందర్. ఎండి ఖాజా. ఆడారి నర్సింగరావులతో పాటు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్. గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## హిందువుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించారు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
హిందువుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించారని..గుడుల నిర్మాణాలను ఏటీఎంలా వాడుతున్నారని బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జీ కందుల సంధ్యారాణి ఆరోపించారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జీ కందుల సంధ్యారాణి, బీజేపీ నాయకులు కొండపర్తి సంజీవ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ యూనిఫాం పరువు తీసే విధంగా ప్రవర్తిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.ఎమ్మెల్యే కొడుకుతో కలిసి పోలీస్ కాన్వాయ్ గ్రౌండ్‌కు వెళ్లి ఎస్ఐ క్రికెట్ ఆడతారా? అని సంధ్యారాణి ప్రశ్నించారు.కాకిడ్రెస్‌కు ఉన్న విలువను కాపాడాలని హితవు పలికారు.హిందూ దేవాలయాలను పార్టీ ప్రయోజనాలకు వాడుకుంటున్నారన్నారు.గుడి నిర్మాణాలను ఏటీఎంలా మార్చుకున్నారని ఆమె ఆరోపించారు.గుడిపేరుతో దోపిడీ జరుగుతోందని చెప్పకనే చెప్పారని పేర్కొన్నారు.ఎన్నికల అఫిడవిట్‌లో కోటి రూపాయలకు పైగా అప్పు, నాలుగు కోట్ల ఆస్తులు ఉన్నాయని ఎమ్మెల్యే స్వయంగా పేర్కొన్నప్పటికీ ఇప్పుడు 25 కోట్ల రూపాయలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు.అధికారులు ఎమ్మెల్యే కనుసైగల్లో పనిచేస్తున్నారని ఆమె ఆరోపించారు.అధికారులు మాట వినకపోతే ఎమ్మెల్యేగా ఉండటానికి అర్హత లేదని రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు.హిందువుల మనోభావాలను దెబ్బతీశారని, హిందువులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆమె సూచించారు.అదే విధంగా అడిషనల్ కలెక్టర్‌పై ఇప్పటి వరకు ఎందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.గుడుల కూల్చివేత ఘటనల్లో కార్పొరేషన్ అధికారులు ప్రత్యక్షంగా ఉన్నారని,ఈ విషయంపై కేంద్ర హెూంశాఖ మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్తామని సంధ్యారాణి తెలిపారు.ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ బినామీలు గుడుల కూల్చివేతలు అధికారుల వల్లే జరిగాయని చెప్పడం అసత్యమని బీజేపీ నేతలు ఖండించారు.అధికారులు ఎమ్మెల్యే ఆజ్ఞతోనే ఈ చర్యలకు పాల్పడ్డారని,ఆయన కనుసైగల్లోనే పోలీసులు, కార్పొరేషన్ అధికారులు వ్యవహరిస్తున్నారని కొండపర్తి సంజీవ్ మండిపడ్డారు.అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గుడుల కూల్చివేత ఘటనను ఇంతటితో విడిచిపెట్టేది లేదని స్పష్టం చేశారు.అదే విధంగా, అధికారిక కార్యక్రమాల్లో ఎమ్మెల్యే భార్య పాల్గొనడమేంటని ప్రశ్నిస్తూ, ప్రజాస్వామ్యంలో ఇది అత్యంత దుర్మార్గమైన చర్యగా సంధ్యారాణి పేర్కొన్నారు.ఎమ్మెల్యే ప్రమేయం లేకుంటే తడిబట్టలతో పోచమ్మ గుడికి రావాలని.. అప్పుడు మీ నిజాయితీని ప్రజలు నమ్ముతారని ఆమె అన్నారు.హిందూ దేవాలయాల పట్ల అవమానకర చర్యలకు పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకునే వరకు బీజేపీ నిశ్చలంగా ఉండదని హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో నాయకులు మెరుగు హనుమంత్ గౌడ్, కోమల్ల మహేష్, జక్కుల నరహరి, గుండబోయిన భూమయ్య, అపర్ణ, సుభాష్, రాజయ్య, శ్యాంప్రసాద్,హరీష్,కోడూరు రమేష్,తదితరులు పాల్గొన్నారు.



## అక్షర గ్రూప్ అధినేత కుమార్‌కు సన్మానం..

గోదావరిఖని, జనంసాక్షి :
అక్షర గ్రూప్ చైర్మన్ కేకే క్యాపిటల్స్ అధినేత కోట కుమార్‌కు ఆత్మీయ సత్కారం అందించారు. వ్యాపార రంగంలో ప్రత్యేక స్థానం సంపాదించుకుని.. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కుమార్‌కు స్ఫూర్తి జాతీయ సేవరత్న అవార్డు సందర్భంగా 'స్వామి సామాజిక స్వచ్ఛంద సేవకులు' కన్నాల మాజీ ఎంపీటీసీ, తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.మరిన్ని విజయాలు సాధించి పేద ప్రజలకు వీలైనంత సహాయం చేస్తూ ముందుకు వెళ్లాలని కోరారు.

## జెఏసి చేర్మెన్‌గా తూళ్ళ నాగరాజు

**రామగుండం, జనంసాక్షి :**



తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ జేఏసి చేర్మెన్ గా అంతర్గాం మండలంలోని పెద్దంపేట గ్రామానికి చెందిన తూల్ల నాగరాజు ఎన్నికయ్యారు. కరీంనగర్‌లో గురువారం తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన జేఏసి రాష్ట్ర చేర్మెన్ సతీష్ రెడ్డి, కన్వీనర్ సాయిలు, చంద్రారెడ్డి సమక్షంలో జెఏసి చేర్మెన్‌గా నాగరాజుతో పాటు నూతన కమిటీని ప్రకటించినట్లు అయన తెలిపారు. విద్యుత్ సంస్థల ప్రధాన కార్మిక సంఘాలైన ఐ ఎన్ టీ యు సి (327). టీ ఆర్ వి కే ఎస్.సిఐటీయు. హెచ్ 82.ఏఐటీయుసి. బీ ఎం ఎస్ లతో పాటు 9సంఘాలతో జే ఏ సి ఏర్పడినట్లు తెలిపారు. కాగా ఈ సందర్భంగా తూల్ల నాగరాజు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆర్టిజన్ కార్మికులు ఎదురుకుంటున్న సమస్యలు. హక్కులకోసం నిరంతరం పోరాడుతానని అన్నారు.



## 130వ ప్రపంచ రేడియాలజీ-డే వేడుకలు..

గోదావరిఖని, జనంసాక్షి :
స్థానిక సింగరేణి ఏరియా హాస్పిటల్ రామగుండంలో రేడియలాజీ రోజును హాస్పిటల్ సూపరిండెంట్, ఏసీఎంవో డాక్టర్ బి.అంబిక పాల్గొని కేక్ కట్ చేశారు.డాక్టర్ అంబిక మాట్లాడుతూ డాక్టర్ డబ్ల్యుసీ రాంటీజెన్ ఎక్సరే కిరణాలను ఆవిష్కరించిన సందర్భాన్ని ప్రపంచవ్యాప్తంగా రేడియాలజీ డేగా జరుపుకుంటారన్నారు.ఈ సందర్భంగా రేడియాలజీ టెక్నీషియన్సును ఉద్దేశించి మాట్లాడుతూ భద్రత ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని పేషెంట్లకు అత్యున్నత సేవలను అందించాలని ఆమె కోరారు.వారి సేవలను కొనియాడుతూ రాబోయే రోజుల్లో కూడా ఇంకా ఉద్యోగరీత్యా నిష్ణాతులై అత్యున్నతమైన సేవలందించాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.ప్రసన్నకుమార్, డివై సిఎంఒ డాక్టర్ విష్ణుమూర్తి, పాథాలజిస్ట్ డాక్టర్లు రమేష్, మద్దిలేటి వి.శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జీదుల శ్రీనివాస్, సీనియర్ టెక్నీషియన్ సొసైటీ ఆఫ్ ఇండియన్ గ్రాఫర్స్ అసోసియేషన్ తెలంగాణ ఉపాధ్యక్షులు యాదవరెడ్డి, సీనియర్ టెక్నీషియన్లు బీడీ శాస్త్రి,ముక్తార్ అహ్మద్, తదితర తదితర రేడియో గ్రాఫర్స్, ఆఫీస్ సూపరింటెండెంట్ బి.మురళి తదితరులు పాల్గొన్నారు.



# రైల్వే కాంట్రాక్టు కార్మికులకు బోనస్. అలవెన్స్‌లు ఇవ్వాలి..

**- యూనియన్ నాయకులు కన్నూరి సతీష్‌కుమార్**

రామగుండం, జనంసాక్షి :
రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్. అలవెన్స్ లు ఇవ్వాలని. తాజా మాజీ కార్పొరేటర్. సౌత్ సెంట్రల్ రైల్వే మల్టీపుల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు.కన్నూరి సతీష్ కుమార్ అన్నారు.రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ కు బోనస్. అలవెన్స్ లతో పాటు %చీ ౧% లు ఇవ్వాలని కోరుతు. శనివారం రామగుండం రైల్వే %జడఔ% డిపో %ూణవీజు% శ్రీ జి ప్రభాకర్ కు. కన్నూరి సతీష్ కుమార్ నేతృత్వంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ఏ సంస్థ లోనైనా బోనస్ చెల్లింపు (సవరణ) చట్టం-2015.తేది:31/12/2015 నాటి గెజిట్ ప్రకారం. కాంట్రాక్ట్ కార్మికుల కు బోనస్ చెల్లించాల్సిందేనని.రైల్వే డిపోలోని అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ ఇవ్వాలని గతంలొ పలుమార్లు.యూనియన్ పక్షాన రైల్వే అధికారులకు. సదరు కాంట్రాక్టర్లను కోరటంతో పాటు చర్చించడం జరిగిందని.సంబంధిత అధికారులు. కాంట్రాక్టర్ లు కూడ ఒప్పకోవడం జరిగిందని.కానీ కొన్ని విభాగల కాంట్రాక్ట్ కార్మికులకె బోనస్ ఇచ్చారని. ఏడీఎంఈ ప్రత్యేక చోరువ చూపి అన్ని విభాగల కాంట్రాక్ట్ కార్మికుల కు బోనస్.అలవెన్స్



ఇచ్చేల కృషి చేయాలని. రామగుండం రైల్వే డిపోలొ కాంట్రాక్టు కార్మిక వ్యవస్థ ఏర్పడి దశాబ్దకాలం దాటినప్పటికి.నేటికీ ఇవ్వకపోవడం కాంట్రాక్ట్ కార్మిక వ్యతిరేక విధానంగా భావిస్తున్నామని. వెంటనే ఎన్‌హెచ్‌లు విధిగా వర్తింప చేయాలని కోరమన్నారు.అధికారి కూడా కూడ సానుకూలంగా స్పందించి.ఉన్నతాధికారులకు. కాంట్రాక్టరుకు తెలియచేస్తామన్నారని అమలు చేయడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు.

# అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే విజయరమణారావు జన్మదిన వేడుకలు

- ఎమ్మెల్యే విజయరమణారావుకు మంత్రి పదవి ఇవ్వాలి
- జన్మదిన వేడుకలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల విజ్ఞప్తి
- ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ





**సుల్తానాబాద్,నవంబర్ 08(జనంసాక్షి) :** నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్న అభివృద్ధి ప్రదాత పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు కు మంత్రి పదవి ఇస్తే ఈ ప్రాంతం అభివృద్ధి పథంలో మరింత దూసుకు పోతుందని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా అంబేద్కర్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,విజ్జన్న జన్మదిన వేడుకలను అంబరాన్నంటే విధంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చౌరస్తా వద్ద బాణాసంచా పేల్చిన అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాశరావు, మాట్లాడుతూ, ప్రజలు రైతుల కష్టాలలో భాగస్వాములై నిత్యం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రానున్న రోజుల్లో ఈ ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేపట్టాలని ఆకాంక్షించారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని రైతులు ప్రజల కష్టాలు ఎరిగిన నాయకుడని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం నిత్యం నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా నిర్విరామ కృషి చేస్తున్న ఎమ్మెల్యే విజయ రమణారావు కు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నియోజకవర్గ నుండి ఇప్పటివరకు మంత్రి పదవి దక్కలేదని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మంత్రి పదవిని ఇచ్చి అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేస్తూ తిరుగులేని నాయకుడిగా విజయరమణా రావు ఎదిగేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు.

**- ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకొని అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం**

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధితోపాటు రైతుల కష్టాలలో పాలుపంచుకుంటు నిర్విరామ కృషి చేస్తున్న విజ్జన్న రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులువేగోళం అబ్బయ్య గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, దన్నాయక్ దామోదర్ రావు, దన్నాయక్ శ్రీనివాసరావు, ముస్త్యా ల రవీందర్, పడాల అజయ్ గౌడ్, అమీరీ శెట్టి రాజలింగం, తిరుపతి, కల్లేపల్లి జానీ, పన్నాల రాములు, దున్నపోతుల రాజయ్య, మమ్మద్ రఫీక్, పల్ల సురేష్, వీర గొని రమేష్ గౌడ్, మేకల పోశం,కోడి కనకయ్య,తిరుమల రావు, పొన్నం చంద్రయ్య గౌడ్, ఆవుల శివకృష్ణ, బండ గోపాల్, తోర్రి కొండ ప్రభాకర్, మోబిన్, అమీనుద్దీన్, గాదాసు రవి, మేం గని శ్రీనివాస్, చింతల రాజు, దున్నపోతుల మధు,వేగోళం శంకర్ గౌడ్, చింతల సునీత, న్యాతరి దేవేందర్, చిలుక రాజేశం, సాదుల కరుణాకర్, అంతటి లక్ష్మణ్, లతోపాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# ఈనెల 17న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..

**ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ఏదుల్ల ప్రవీణ్ మాదిగ పిలుపు**



**సుల్తానాబాద్,నవంబర్ 08 (జనంసాక్షి) :** ఈనెల 17న ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన,పిలుపుమేరకు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై జరిగిన దాడికి నిరసనగా, ఢిల్లీలోనిర్వహించే దళితుల ఆత్మ గౌరవ ర్యాలీకి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ సుల్తానాబాద్,మండల కన్వీనర్ ఏదుళ్ళ,ప్రవీణ్ మాదిగ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ గ్రామ మండల శాఖ తోపాటు అభిమానులు స్వచ్ఛంద సేవ సంస్థలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ప్రవీణ్ మాదిగ కోరారు.

### సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే విజయ రమణారావు జన్మదినం సందర్భంగా అంతటి పుష్పలత ఆధ్వర్యంలో అన్నదానం



**సుల్తానాబాద్, నవంబర్ 08(జనంసాక్షి)** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జన్మదినోత్సవాలను పురస్కరించుకొని శనివారం మాజీ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షురాలు అంతటి పుష్పలత ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడా రు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ అభివృద్ధి ప్రదాతగా నిలుస్తున్నారని, ఎమ్మెల్యేగా గెలిచి రెండు సంవత్సరాల కాలంలోనే నియోజకవర్గానికి వేలకోట్ల నిధులతో నిత్య అభివృద్ధి దాతగా, రైతు నాయకునిగా పేద ప్రజల మనిషిగా గుర్తింపు పొందారన్నారు. అలాంటి గొప్ప నాయకుల జన్మదినోత్సవాలను ఘనంగా నిర్వహించడం అన్నదాన కార్యక్రమం చేసే భాగ్యం లభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చింతల సునీత, అంతటి లక్ష్మణ్, అంతటి అభినవ్ గౌడ్, దున్నపోతుల మధు, తొర్రి కొండ ప్రభాకర్, మేన్గాని శ్రీనివాస్, తో పాటు పలువురు పాల్గొన్నారు.

### గర్రెపల్లిలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే విజయరమణారావు జన్మదిన వేడుకలు



**సుల్తానాబాద్,నవంబర్ 08 (జనంసాక్షి) :** సీఎం రేవంత్ రెడ్డి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జన్మదినోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని గర్రెపల్లి గ్రామంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కల్లేపల్లి జానీ, మాజీ సర్పంచులు సత్యనారాయణ రావు, వీరగొని సుజాత రమేష్ గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ దీకొండ శ్రీనివాస్, గుజేటి వెంకన్న, సింగల్ విండో డైరెక్టర్ వెంకన్న పటేల్, మాజీ ఉపసర్పంచ్ మధు, కొమురవెల్లి చక్రధర్, రాజిరెడ్డి, పులి లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పడాల అజయ్ గౌడ్ మాట్లాడుతూ పెద్దపల్లి అభివృద్ధి ప్రదాత విజయ రమణారావు రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు నియోజకవర్గాన్ని వేలాది కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి అభివృద్ధిలో అగ్రగామిగా, ఉంటూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు.

# కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

**- జీఎం కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ధర్నా.. - ఆర్‌జీ-1 జీఎంకు డిమాండ్లతో కూడిన వినతీపత్రం..**

**- సమస్యలు పరిష్కారం కాకుంటే సమ్మెకు పిలుపునిస్తామని హెచ్చరిక..**






**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణిలో కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గుర్తింపు సంఘం (ఏఐటియుసి) ఆర్‌జీ-వన్ బ్రాంచి ఆధ్వర్యంలో జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి జనరల్ మేనేజర్ లలిత్‌కుమార్‌కు పది డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని ఇచ్చారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, ఆర్జీ-వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం ధర్నా అనంతరం మాట్లాడుతూ సింగరేణిలో పెండింగ్‌లో ఉన్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. కమిటీల పేరుమీద కాలయాపన చేయవద్దని వారు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. గుర్తింపు సంఘంగా ఏఐటియుసి గెలిచిన తరువాత కార్మికుల సంక్షేమం కోసం..వారి హక్కుల కోసం కృషి చేస్తున్నప్పటికీ కొన్ని కార్మిక సంఘాలు గనులపై ఏఐటియుసిపై చేస్తున్న అసత్య ప్రచారాన్ని వారు తిప్పికొట్టారు. మార్చి నెలలో నిర్వహించిన స్ట్రక్చరల్ మీటింగ్‌లో సంవత్సరంలో 150 మస్టర్లు తప్పనిసరి చేస్తూ నిబంధన తీసుకొస్తున్న క్రమంలో యాజమాన్యానికి ఏఐటియుసి యూనియన్ మద్దతుగా ఉండి కార్మికులను మోసం చేస్తున్నదని అసత్య ప్రచారం చేస్తున్న సంఘాలను కార్మికులు నమ్మవద్దని వారు పేర్కొన్నారు. గతంలో కార్మికులకు సొంత ఇంటి పథకంపై సిఐటియు చేసిన సంతకాల సేకరణ వారి అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి తప్ప దానివల్ల కార్మికులకు ఒరిగిందేమీ లేదని వారు పేర్కొన్నారు. ఈ సంఘం ప్రచార ఆర్భాటం ఎక్కువ, పోరాటం తక్కువ అని వారు ఎద్దేవా చేశారు. అదేవిధంగా ఐఎన్టీయుసి సర్కార్ సంఘం ప్రభుత్వంపై, యాజమాన్యం పై కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయరని, కేవలం ఏఐటియుసి ని విమర్శించడమే పని గా పెట్టుకుని కార్మికులను మోసం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. సింగరేణికి రావలసిన కోట్లాది రూపాయల బకాయిలపై ఎందుకు ప్రభుత్వం పై ఒత్తిడి చేయడం లేదని వారు విమర్శించారు. కొత్త గనులు రాక పోవడం వల్ల సింగరేణి లో అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని, దీనికి కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలేనని వారు ఆరోపించారు. సింగరేణి లో కార్మికులెవరు గుర్తింపు సంఘం ఎఐటియుసి పై చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు సంకె అశోక్, మాదన మహేష్, రంగు శ్రీను, ఎస్ వెంకట్‌రెడ్డి, గండి ప్రసాద్, బోగ సతీష్‌బాబు,ఆకునూరి శంకరయ్య, దొంత సాయన్న, ఎం.చక్రపాణి, సిద్దమల్ల రాజు, సిర్ర మల్లికార్జున్, సయ్యద్ సోహేల్, చెప్యాల భాస్కర్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎ గౌస్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, గుర్రం ప్రభుదాస్, గొడిశల నరేశ్, బండి మల్లేష్, దాసరి శ్రీనివాస్, ఎం.సత్య నారాయణ,ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.